BHARATH SAMACHAR DIGITAL

22, డిసెంబర్ 2025, సోమవారం

భారత్ సమాచార్

# ఉపాధి హామీ పథకం కొనసాగించాలని ధర్నా




**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం పత్తికొండలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు నష్టం కలిగించే జీ రామ్ జీ పథకాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూలీల జీవనాధారంపై దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఈ కుట్రలను రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఖండించి, కూలీలకు అండగా నిలవాలని కోరారు. ఉపాధి కూలీల హక్కులను కాపాడుతూ ఉపాధి పనులు నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని నినదించారు.

© 2025 Bharath Samachar